## విద్యుత్ టవర్ల నిర్మాణానికి భూమిపూజ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల సోమవారం పట్టణంలో విద్యుత్ టవర్ల ఏర్పాటుకు మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, హిందూపురం పట్టణంలో ఎమ్మెల్యే నేతృత్వంలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికే రైల్వేస్టేషన్ రోడ్ లో 70 అడుగుల రోడ్డు వెడల్పు అనుగుణంగా 60 అడుగుల ఎత్తుతో టవర్లు నిర్మాణం పూర్తి చేయనున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం స్థానిక బైపాస్ రోడ్డులో కూడా 60 అడుగుల ఎత్తు తో విద్యుత్ టవర్లు నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పట్టణ అభివృద్ధికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డిఈ భూపతి, ఎంఎల్ఏ వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు వడ్డే అంజనప్ప కౌన్సిలర్లు రాఘవేంద్ర, సతీష్, ఇర్షాద్ అహమ్మద్, ఆయూబ్, అంజలి, నాగేంద్రమ్మ, నాగమణి, బిజెపి అసెంబ్లీ ఇన్చార్జి ఆదర్శ్ కుమార్, విద్యుత్ శాఖ ఏడిఈ నాగన్న, ఏఈలు, తెలుగుదేశం పార్టీ నాయకులు నెట్టప్ప, భాస్కర్, అమర్నాథ్, వెంకటేష్, డైమండ్ బాబా, దుర్గా నవీన్, మంగేష్, సురేష్ నాయక్, శ్రీనివాస రెడ్డి, హరీష్, విజయలక్ష్మి, అరుణ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు సరుకులు స్కూల్ పిల్లలకి బ్యాగులు పంపిణి
### "లుక్ కల్చర్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్"





ప్రజాభూమి బ్యూరో, అనంతపురం

నగర సమీపమున బెంగళూరు రోడ్ సేయింట్ డి పాల్ స్కూల్ ఆవరణలో వృద్ధులు, వితంతువులు, స్కూల్ పిల్లలకు లుక్ కల్చరల్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం జరిగింది. మిడతల జయరాం జూనియర్ అసిస్టెంట్ మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా అమెరికాలో స్థాపించి ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా నిరుద్యోగులకు, గృహిణీలకు సంపాదనగా పేరు గాంచిన లుక్ కల్చర్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్ రిక్రూట్మెంట్ డైరెక్టర్ రాబర్ట్ క్యారీ, రిక్రూట్మెంట్ మేనేజర్ కరెన్ ప్రారంభించారు. సోమవారం సెయింట్ డిపాల్ స్కూల్ ఆవరణలో వృద్ధాశ్రమం నందు వృద్ధులకు బియ్యము, కందిబేడలు, వంటనూనె, మసాలా దినుసులు, కోడిగుడ్లు, బ్రెడ్డు, కూరగాయలు మొదలగునవి పంపిణీ చేయడం జరిగింది. చిన్నపిల్లలకు స్కూల్ బ్యాగ్, పెన్సిల్స్, పెన్సిల్ రిమూవర్, చాక్లెట్స్, స్వీట్లు మొదలగునవి పంపిణీ చేయడం జరిగింది. లుక్ కల్చర్ అనేది మీడియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ పేదలకు ఎప్పుడు అండగా ఉంటుందని అవసరాలు తెలుసుకుని మొదటిసారి అనంతపురం నగరంలో 6వ రోడ్డు సుధాకర్ ఇంటి వద్ద నిర్వహించడం జరిగింది. ప్రతి మూడు నెలలకు ఒకసారి లుక్ కల్చర్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్ చారిటీ ఈవెంట్ ద్వారా పేద ప్రజలకు, వృద్ధులకు ముడి సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్ ఇంటర్ షిప్ అసిస్టెంట్, శ్రీధర్ ఇంటర్ షిప్, సిద్దేశ్వర రావు, ఖలీల్, రాజా హెయిన్నూర్, జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను త్వరితగతిన ప్రారంభించాలి
### -గుత్తేదారులతో మున్సిపల్ చైర్మన్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం సెలెక్షన్ గ్రేడ్ మున్సిపాలిటీలో శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరగనున్నాయని, గుత్తేదారులు సకాలంలో అభివృద్ధి పనులను ప్రారంభించాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ సూచించారు. సోమవారం మున్సిపల్ చైర్మన్ డి రమేష్ కుమార్ తన ఛాంబర్ లో గుత్తేదారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గుత్తేదారులు అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లుల విషయంలో ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. రహదారులు, మురికి కాలువలు, తదితర అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. ఇటీవల ప్రభుత్వం నుండి మంజూరైన కరువు నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధులు, సాధారణ నిధులు వంటివి వెంటనే చేపట్టాలని పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో పనులు చేపడతామని తెలిపారు. పనులు పూర్తి అయినవాటికి సకాలంలో బిల్లు అందేలా చర్యలు చేపట్టాలని గుత్తేదారుల చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. పనులు పూర్తీ అయిన వెంటనే సకాలంలో బిల్లులు చెల్లించేలా అధికారులతో చర్చిస్తానని చైర్మన్ గుత్తేదారులకు తెలిపారు. ఈ సమావేశంలో గుత్తేదారులు పాల్గొన్నారు.

## ఆటో ప్రమాదంలో బాలిక మృతి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

పురపాలక సంఘం పరిధిలో సోమవారం ఉదయం చోటు చేసుకొన్న ఆటో ఘటనలో కొట్నూరుకు చెందిన నరసింహమూర్తి కుమార్తె వైష్ణవి(13) దుర్మరణం చెందింది. ఇంటి సమీపంలో ఆపిన బంధువులకు చెందిన ఆటోలో వైష్ణవి వెనక వైపు కూర్చొంది. ఆటోను ఆన్ చేసి ముందుకు నడిపించే సమయంలో ఈమె కిందకు దూకటంతో తలకు బలమైన గాయాలైయ్యాయి. వెంటనే అదే ఆటోలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే ఆమె మృతి చెందినట్లు నిర్ధారించారు. అప్పటి వరకు తమతో కలిసి ఉన్న చిన్నారి ఇక లేదని తెలుసుకున్న కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. సంఘటనపై స్థానిక వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృత దేహం లభ్యం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం రూరల్ మండలం కగల్లు గ్రామ చెరువు లో సోమవారం ముళ్ళపొదల్లో సుమారు 45 నుండి 50 సంవత్సరాలు గల మగ వ్యక్తి మృత దేహం లభ్యమయింది. ఇతను సుమారు నాలుగు రోజుల కిందట ఇక్కడ పనుల కోసం ఉండి అలాగే చనిపోయాడని, ఒంటిపై ఎలాంటి అనుమానిత గాయాలు లేవని సమాచారం. అయితే స్థానికులు ఇచ్చిన సమచారం మేరకు అప్ గ్రేడ్ స్టేషన్ ఎస్ఐ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలన చేసి, కేసు నమోదు చేసుకుని, మృత దూహాన్ని పోస్టు మార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ అసుపత్రికి తరలించారు.

## అనంతపురం నగరం ఎల్ కె పి లో రంజాన్ తోఫా పంపిణీ: రిటైర్డ్ ఎస్ పి శేక్షావలి

ప్రజా భూమి బ్యూరో, అనంతపురం

అనంతపురం నగరంలో లలిత కళా పరిషత్ నందు రిటైర్డ్ ఎస్పీ షేక్షావలి దంపతులు ఆధ్వర్యంలో నిర్వహించిన రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పాల్గొని, ముస్లిం సోదరులతో కలిసి ఈ పవిత్ర వేడుకను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, రంజాన్ పవిత్రతను మనస్సులో నిలుపుకుని సమాజ నిర్మాణంలో స్ఫూర్తిదాయక పాత్ర పోషించాలని సూచించారు. మత సామరస్యం, సామాజిక, సమగ్రతను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. పేదలకు సహాయం చేయడం, రంజాన్ తోఫా అందించడంలో భాగస్వామి కావడం నాకు గర్వకారణం. మైనారిటీ సోదరులకు సేవ చేస్తున్న షేక్షావలిని అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలన్నారు. రిటైర్డ్ ఎస్పి శేక్షావలి దంపతులు మాట్లాడుతూ రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని నగరంలోని దాదాపు (5,000 మందికి) 1000



మంది నిరుపేద ముస్లిం కుటుంబాలకు, రంజాన్ తోఫాలను ఉచితంగా పంపిణీ చేశానన్నారు. రంజాన్ మాసంను పురస్కరించుకుని రంజాన్ తోఫాలను ప్రతి సంవత్సరం పంపిణీ చేస్తూ వస్తున్నామన్నారు. నిరుపేదల వివాహాలకు, విద్యార్థులకు, నిరుపేద రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు ఆర్థికసహాయం, అందిస్తున్నారు. రాయలసీమకు కేంద్ర బిందుగా ఉమ్మడి అనంతపురం జిల్లాకు నందమూరి తారక రామారావు, హరికృష్ణ, బాలకృష్ణ లను అత్యధిక మెజార్టీతో జిల్లా నుంచి గెలిపించాము. నందమూరి తారక రామారావు ట్రస్ట్ స్కూల్, బసవతారక



హాస్పిటల్ మంజూరు చేయాలని వాటి ఆవశ్యకతను తెలిపారు. "మైనార్టీలకు 5435 కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు" అని మైనార్టీల తరఫున కృతజ్ఞతలు తెలుపుచున్నాము. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు, మాజీ శాసనసభ్యులు వైకుంఠ ప్రభాకర్ చౌదరి, పామిడి మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్, మాజీ డిప్యూటీ మేయర్ నగరపాలక సంస్థ గంపన్న, మాజీ వడ్డెర్ల కార్పొరేషన్ చైర్మన్ దేవర్ల మురళి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, బాషా, మైనారిటీ సంఘం ప్రతినిధులు, ముస్లిం సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణకు ఐక్యంగా ఉద్యమిద్దాం-మతోన్మాద విధానాలను అవలంభిస్తున్న మోడీ ప్రభుత్వం

### -సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే. రామకృష్ణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రధాని నరేంద్రమోదీ అనుసరిస్తున్న మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా రాజ్యాంగ పరిరక్షణ కోసం అందరూ ఐకమత్యంతో ఉద్యమిద్దామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని సాయిరాం ఫంక్షన్ హాలులో సీపీఐ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణకై సదస్సును నిర్వహించారు.

ఈ సందర్భంగా సదస్సుకు హాజరైన ఆయన మాట్లాడుతూ, మార్చి 23వ తేదీ అమరవీరుల దినోత్సవం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల స్ఫూర్తితో సీపీఐ పోరాటాలను ఉధృతం చేయాలని కార్యకర్తలకు సూచించారు. అలాగే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి లౌకికవాదులంతా పెద్ద





ఎత్తున ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో జరుగుతున్న నరేంద్రమోదీ మత విధానాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ పోరాడాలన్నారు. అలాగే దక్షిణ భారతదేశం పట్ల ఉత్తరాది వివక్షత విడనాడాలని, ఎక్కువ ఆదాయం, పన్నులు దక్షిణాది నుంచి కేంద్ర ప్రభుత్వానికి వెళ్తున్నాయని, అయితే కేంద్ర ప్రభుత్వం నిధులు దక్షిణ భారతదేశానికి తగ్గించడం సరైనది కాదని తెలిపారు. ఆదే విధంగా సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ప్రజలకు ఈ వేసవిలో నీటి సౌకర్యం కల్పించాలని, హంద్రీనీవా ద్వారా తాగునీరు, సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య. ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్, సీపీఐ పట్టణ కార్యదర్శి వినోద్, జనసేవ దల్ వాలంటీర్స్ రాష్ట్ర నాయకులు మురళి, సీపీఐ తాలూకా నాయకులు శ్రీరాములు, పవిత్ర, శివప్ప, మారుతి రెడ్డి, బాబు ఇస్మాయిల్, రవికుమార్, చలపతి, సమీవుల్లా, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్రెడ్డి, ఉపాధ్యక్షుడు నరసింహమూర్తి, మహిళా సమైక్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సాబీర, సీపీఐ మండల కార్యదర్శులు బాలస్వామి, రామకృష్ణ, సుధాకర్, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## 27న శ్రీకృష్ణ మందిర నిర్మాణానికి భూమి పూజ
### హరే కృష్ణ మూమెంట్ హెడ్ వీరింద దాసా

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలో ఇస్కాన్ నేతృత్వంలో శ్రీకృష్ణ మందిర నిర్మాణానికి ఈనెల 27వ తేదీన భూమి పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు స్థానిక హరే కృష్ణ మూమెంట్ హెడ్ వీరింద దాసా తెలిపారు. పట్టణంలోని బైపాస్ రోడ్డు సమీపంలో ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల వద్ద ఈ మందిర నిర్మాణానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ తదితరులను



ఆహ్వానించడం జరిగిందని స్వామీజీ తెలిపారు. ప్రజలను ఆధ్యాత్మిక భావనాల వైపు తీసుకెళ్లాలన్న ఉద్దేశంతో ఈ మందిర నిర్మాణానికి సంకల్పించినట్లు తెలిపారు. పూర్తిగా హిందూపురం ప్రజల సహాయ సహకారాలతో ఈ దేవాలయ నిర్మాణాన్ని ప్రారంభించి పూర్తి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇందుకోసం ప్రజలు తమ వంతు సహకారం అందించి శ్రీకృష్ణ మందిర నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు. 27వ తేదీన జరిగే భూమి పూజ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని స్వామీజీ కోరారు.

## లబ్ధిదారులందరికీ టిడ్కో గృహాలు కేటాయించాలి- సంక్షేమ పథకాల అమలు కోసం నేడు కలెక్టరేట్ ముందు ధర్నా

### - సిపిఎం జిల్లా నాయకులు జెడ్ పి శ్రీనివాసులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంతోపాటు జిల్లా వ్యాప్తంగా లబ్ధిదారులందరికీ టిడ్ కో గృహాలను కేటాయించాలని సిపిఎం జిల్లా నాయకులు జెడ్ పి శ్రీనివాసులు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా మంగళవారం పుట్టపర్తి లో జిల్లా కలెక్టరేట్ ముందు లబ్ధిదారులకు టిడ్ కో గృహాలను కేటాయించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ధర్నాలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా




ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అన్ని పార్టీల నాయకులు పేదల సొంతింటి కలలు నెరవేరుస్తామని హామీలపై హామీలు గుప్పించడం జరిగిందన్నారు. అధికారంలోకి వచ్చిన అనంతరం పేదలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఏడేళ్ల క్రితం నిర్మాణం చేసిన టిడ్కో గృహాలను ఇప్పటివరకు లబ్ధిదారులకు కేటాయించలేదన్నారు. గత ప్రభుత్వం లబ్ధిదారులకు కేటాయిస్తామని వారిని నివాసాల వద్దకు పిలిపించుకొని ఫోటోలు తీసుకొని ప్రక్రియను పూర్తి చేయడం జరిగిందన్నారు. అయితే లబ్ధిదారులకు మాత్రం కేటాయింపు జరగలేదన్నారు. వెంటనే టిడ్కో గృహ సముదాయంలో మౌలిక సదుపాయాలను కల్పించి లబ్ధిదారులకు కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అదే విధంగా ఉపాధి హామీ కూలీలకు కనీస వేతనం అమలు చేయడంతో పాటు 200 రోజులు పని దినాలు కల్పించాలని, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకం తో పాటు కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామన్న సూపర్ సిక్స్ లోని సంక్షేమ పథకాలన్నీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇదే డిమాండ్లపై కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ధైర్యంగా ఉండండి .... అన్ని విధాలా ప్రభుత్వం ఆదుకుంటుంది : ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

ప్రజాభూమి ,పుట్లూరు

అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంట పొలాలను సోమవారం పరిశీలించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీయల్లనూరు మండలం నీర్జాంపల్లి, దంతలపల్లీ మరియు ఇతర గ్రామంలో ఈదురుగాలులు, అకాల వర్షాలకు దెబ్బతిన్న అరటి పంట పొలాలును బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ తో కలిసి నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పరిశీలించారు.

అలాగే గ్రామాల్లో దెబ్బతిన్న మొక్కజొన్న మరియు అరటి పంటలను పరిశీలించారు. ప్రకృతి వైపరీత్యాలు కు నష్టపోయిన రైతులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. హెక్టారుకు రూ.35,000 మేర సబ్సిడీ అందజేయడంతో పాటు సమీకృత ఉద్యానవన పంటల ప్రోత్సాహం కింద మొక్కలు తిరిగి వేసుకునేందుకు



అదనంగా హెక్టారుకు రూ.75 వేలు అందజేయడం జరుగుతుందన్నారు. ఇన్సూరెన్స్ ఉంటే వారికి అదనంగా చెల్లింపులు ఉంటాయని తెలిపారు.పంట నష్టం జరిగి 24 గంటల్లోపే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పందించి నష్టపోయిన ప్రతి రైతుకు కచ్చితంగా నష్టపరిహారం అందిస్తామని ప్రకటించినట్లు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు. పంట నష్టం గురించి అంచనాలు వేయాలని



టేలికాన్ఫరెన్సు ద్వారా మంత్రి అచ్చెన్నాయుడు అధికారులు ను ఆదేశించారు. అలాగే జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కూడా నష్ట పరిహారం అందించేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రైతులు ధైర్యంగా ఉండాలని, నష్టపోయిన ప్రతీ రైతుకు కచ్చితంగా నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు.

## పంటలను పరిశీలించిన ఆర్డిఓ కేశవ నాయుడు

ప్రజాభూమి, పుట్లూరు.



పుట్లూరు మండలంలో సోమ వారం అనంత పురం ఆర్డీవో కేశవ నాయుడు పర్యటించడం జరిగి నది. పుట్లూరు మం డలంలోని మడ్డిపల్లి కుమ్మనమల గ్రామాలలో అకాల వర్షాలకు దెబ్బతిన్న అరటి, మొక్కజొన్న పంటలను క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించడం జరిగినది. పంట నష్టం జరిగిన రైతుల వివరాలను సేకరించి జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కు అందజేస్తానని ఆయన తెలిపారు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ద్వారా ఆదుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శేషారెడ్డి పాల్గొన్నారు

## ప్రభుత్వ చీఫ్ విప్ ను కలసిన వైఎస్ఆర్సిపి వైస్ ప్రెసిడెంట్ శశికాంత్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ రామచంద్ర నాయక్ ను సోమవారం వారి స్వగృహం లో కడప జిల్లా వైస్సార్సీపీ వైస్ ప్రెసిడెంట్ డి వి శశికాంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా ఆయనను కలిశారు. ఈ సందర్భంగా కడప జిల్లా రాజకీయాల గురించి శశికాంత్ రెడ్డిని అడిగి ఆయన తెలుసుకున్నారు.

